

## మధిర బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగ

- పార్టీకోసం కృషి చేస్తే టికెట్ దక్కలేదని ఉద్యమకారుడు బొమ్మెర రామ్మూర్తి ఆవేదన

2లో

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 23, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఎన్నాళ్లు భరిద్దాం అవమానాలు



### పాలేరులో తుమ్మల అనుచరుల మనోవేదన

- కందాల ఓటమే ధ్యేయంగా పనిచేయాలని నిర్ణయం?
- ఖమ్మం రూరల్ మండలంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో సమావేశం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఒకప్పుడు ఓ వెలుగు వెలిగి.. చెప్పుడు మాటలకు మన నాయకుని సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తును దెబ్బ తీస్తూ, పార్టీలో ఎలాంటి ప్రాధాన్యత లేకుండా క్రమక్రమంగా బలహీన పరుస్తున్నారు.. ఇంకెన్నాళ్లు భరిద్దాం.. ఈ అవమానాలు అంటూ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలో ఏర్పాటుచేసుకున్న ప్రత్యేక సమావేశంలో చర్చించారు. సోమవారం సీఎం కేసీఆర్ రానున్న ఎన్నికల బరిలో పోటీ చేసే అభ్యర్ధుల జాబితాను ప్రకటించగా అందలో పాలేరు నియోజకవర్గంలో తుమ్మలకు స్థానం లేక పోవడంతో తుమ్మల అనుచరులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్యంగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి న నేత కొందరు చేసిన కుట్రల ఫలితంగా అనూహ్యంగా ఓటమి చెందిన విషయం సీఎం కేసీఆర్‌కు తెలిసి కూడా తుమ్మలకు టికెట్ ఇవ్వకపో వడం దారుణమనీ, ఇంకెన్నాళ్లు ఈ అవమానాలు భరిద్దామ ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి తుమ్మల అనుచరులు మంగళవారం మిగతా 2లో..



## నేను మీ వాడిని

### ఒక్క అవకాశం ఇవ్వండి

- మధిర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను
- విలేకరుల సమావేశంలో మధిర నియోజకవర్గ ఓటర్లకు కమల్ రాజు విన్నపం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**



ఒక్క అవకాశం ఇవ్వండి.. మధిర ప్రజ లను కంటికి రెప్పలా కాపాడుకుంటాను.. సీ ఎం కేసీఆర్ ఆశీస్సులతో మీ వాడిగా మీ బిడ్డ గా నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించం డి.. అంటూ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మధుర నియోజకవర్గ ప్రజలకు, ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మదిరలో కమల్ రాజు మీడియా తో మాట్లాడుతూ.. ఒకే వ్యక్తినీ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.. ఎమ్మెల్యే వల్ల ఏమి అభివృద్ధి జరిగిందో మీరే ఆలోచించండి.. ఎమ్మెల్యేగా ఉండి సంక్షేమ పథకాలు మిగతా 2లో..

## మట్టా దయానంద్‌కు షాక్

- ఎస్సీ కుల సర్టిఫికేట్ రద్దు చేసిన కలెక్టర్
- హైకోర్టును ఆశ్రయించే ఛాన్స్ ఉందని చర్చ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సత్తుపల్లికి చెందిన కాం గ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ కు గట్టి షాక్ తగిలింది. గతంలో వివిధ సందర్భాల్లో ఆయన పొందిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రా లను రద్దు చేస్తూ కలెక్టర్ వీ.పీ. గౌతమ్ ఈనెల 17న ఉత్తర్వులు వెలువరించారు. దయానంద్ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ ములుగు జిల్లా(పాత ఉమ్మడి ఖమ్మం వెంకటాపురం గ్రామానికి చెందిన కొడారి వినాయకరావు ఫిర్యాదు చేశారు. తప్పుడు మార్గంలో ఆయన ధ్రువీకరణ పొంది రాజ్యాంగ పదవుల కోసం పోటీ పడ్డారని, ఎస్సీలకు దక్కాల్సిన హక్కును పొందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అధికారులు విచారణ చేపట్టగా.. ఆధారాలు సమర్పించాలనే ఆదేశాల మేరకు ఆయన ఎస్సీ(మాల)గా నిరూపించుకోవడంలో విఫలమయ్యారని సత్తుపల్లి తహసీల్దార్ నివేదిక సమర్పించారు. దీనికి తోడు కులాంతర వివాహం చేసు కున్న వారి పిల్లలు ఏ కులాన్ని పొందుతారనే అంశంపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లకు లోబడి దయానంద్ ఎస్సీ కుల ధ్రువీకరణ పొందడం, రిజర్వేషన్ హక్కు దక్కించుకునేం దుకు అర్హుడు కాదని కలెక్టర్ గౌతమ్ జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు.

**అసలేం జరిగిందంటే...**

మట్టా దయానంద్ విజయకుమార్ తల్లిదండ్రు లు ఆరోగ్యం(ఎస్సీ-మాల), కృష్ణమూర్తి(బీసీ బీ - గౌడ కులాంతర వివాహం చేసుకున్నారు. తల్లి కులాన్ని ప్రాతిప దికగా తీసుకుని దయానంద్ కుల ధ్రువీకరణ పత్రం తీసుకుని, 2014 ఎన్నికల్లో సత్తుపల్లి నుంచి వైఎస్సార్ పోటీ చేశారు. ఈ



ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య చేతిలో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. అనంతరం పొంగులేటి మిగతా 2లో..

# ఎన్నాళ్లు భరిద్దాం.. అవమానాలు

(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మం రూరల్ మండలంలోని ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం అయ్యారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన సుమారు 250 మంది తుమ్మల అభిమానులు ఈసమావేశంలో పాల్గొన్నారు. తుమ్మలకు టికెట్ ఇవ్వకపోవడాన్ని సమావేశంలో ప్రధాన ఎజెండాగా చర్చించారు. గత ఎన్నికల్లో తుమ్మల ఓటమి ఎలా జరిగిం దనేది తెలిసిన సీఎం కేసీఆర్ తుమ్మలకు టికెట్ నిరాకరించడాన్ని తప్పు పట్టారు. కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యే కందాల కు తిరిగి టికెట్ ఇవ్వడంపై వారు భగ్గుమన్నారు. కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే పాలేరు నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి సొగసులు అద్దిన ఆరోపణలు లేని తుమ్మలపై ఇంత నిర్లక్ష్యం తగదని వారు మండిపడ్డారు. తుమ్మల చేసిన అభివృద్ధిని, సేవలను కొనియాడారు .పాలేరులో తుమ్మలకు టికెట్ నిరాకరించడం పెద్ద తప్పిదనమని, అందుకు బీఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు. అనేక సందర్భాల్లో పార్టీ అవమానించినప్పటికీ కేసీఆర్ కు ఇచ్చిన మాట కోసం తుమ్మల నిలబడ్డారని వారు పేర్కొన్నారు. అయినప్పటికీ తుమ్మలను పక్కన బెట్టడంపై బీఆర్ యస్ కార్యకర్తలు, తుమ్మల అనుయాయిలు మండిపడుతున్నారు. తుమ్మల ఏ నిర్ణయం తుసుకున్నా కూడా ఆయన వెంట నడుస్తామని వారు ముక్త కంఠం తో నినదించారు. సమావేశంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి అభిమానులు హాజరైయ్యారు. మద్ది మల్లారెడ్డి, శాఖమూరి రమేష్, బండి జగదీష్, జొన్నల గడ్డ రవి, వెన్నపూసల సీతారాములు ,రాందాసు తదితరులు పాల్గొన్నారు.

**తుమ్మలకు కాంగ్రెస్, బీజేపీ ఆఫర్..?**

ఖమ్మం ఉమ్మడి జిల్లాకే కాకుడా యావత్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే పరిచయం అక్కరలేని పేరు తుమ్మల నాగేశ్వరరావు. నాలుగు దశాబ్దాలకుపైగా రాజకీయానుభవం. కొన్ని అనివార్య కారణాలతో, వెన్నుపోటు రాజకీయాలతో 2018ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పోటీచేసి అనూహ్యంగా ఓటమి చెందిన విషయం తెలిసిందే. కాగా తాజాగా సీఎం కేసీఆర్ ప్రకటించిన జాబితాలో తుమ్మలకు అవకాశం లేకపోవడంతో ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఇదే పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి పోటీచేసేందుకు అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆఫర్ ఇచ్చినట్టు చర్చ జరుగుతోంది. కాగా తుమ్మలకు బీజేపీ కూడా ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

**స్వతంత్రునిగాన్కైనా సరే బరిలో నిలబడదాం...**

తుమ్మల నాగేశ్వరరావు కు బీఆర్ యస్ అధినేత సీఎం కేసీఆర్ పాలేరు టికెట్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ లోకి వెళుతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..బీఆర్ యస్ అభ్యర్థుల లిస్ట్ ప్రకటించిన వెంటనే తుమ్మల అనుయాయిలు, స్నేహితులు హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో సమావేశం అయ్యారు. ఆయన భవిష్యత్ వ్యూహంపై తర్జన భర్జనలు జరిగాయి. అందులో పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలపై చర్చ జరిగినట్లు సమాచారం అయితే కాంగ్రెస్ లో చేరాలని కొంతమంది సూచించారని మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థిగా పాలేరు లో పోటీచేయాలని కోరినట్లు తెలుస్తుంది. ఆయన పోటీ చేయాలనీ మాత్రం అందరు ఏకాభిప్రాయానికి వచ్చారు.

# నేను మీ వాడిని

## ఒక్క అవకాశం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి..)

రాలేదు అంటే కారణమేమిటో విజ్ఞత ఆలోచించండి అని సూచించారు. ఎవరేమన్నా కాదన్నా తెలంగాణ రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్ రే ముఖ్యమంత్రి అవుతారు.. మధిర నియోజకవర్గం నుండి కూడా ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి అని కోరారు. ఎమ్మెల్యేగా నేను గెలిస్తే రాష్ట్రంలోని కెసిఆర్ ముఖ్యమంత్రిగా, నియోజకవర్గంలోని నేను ఎమ్మెల్యేగా వారి సరసన ఉండి మధిర ప్రజల ఆకాంక్షలను... మధిర అభివృద్ధిని నా భుజస్కందాల వేసుకుంటాను నన్ను మీరు ఆశీర్వదించి గెలిపించవలసిందిగా వేడుకుంటున్నాను: అని లింగాల కమల రాజు విజ్ఞప్తి చేశారు.

# మట్టా దయానంద్‌కు షాక్

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీనివాసరెడ్డితోపాటు బీఆర్ఎస్ లో చేరగా, 2018లో బీఆర్ఎస్ అధిష్టానం టికెట్ నిరాకరించింది. అయినా పార్టీలోనే కొనసాగిన ఆయన వచ్చే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పొంగులేటి కన్నా ముందే కాంగ్రెస్లో చేరారు. సత్తుపల్లి నుంచి పోటీకి సిద్ధమవుతున్న తరుణాన కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయడం గమనార్హం. రాజకీయ దురుద్దేశంతోనే చేశారు.. ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని రాజకీయ దురుద్దేశంతో రద్దు చేశారని మట్టా దయానంద్ వెల్లడించారు. ఈ అంశంపై హైకోర్టును ఆశ్ర తెలిపారు. కులాంతర వివాహాలకు సంబంధించి వారి పిల్లల సర్టిఫికెట్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పులను కలెక్టర్ పరిగణనలోకి తీసు కోలేదని చెప్పారు. గత మూడేళ్లుగా ఈ అంశం కొనసాగుతుండగా ఇప్పుడు ఎన్నికలను దృష్టి లో పెట్టుకుని ఇలా వ్యవహరించారని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారు విచారణకు రాకున్నా తన అభిప్రాయం తీసుకోకుండానే కలెక్టర్ ఏకపక్షంగా నిర్ణయం వెలువరించారని పేర్కొన్నారు. ఈ విషయమై హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ముదిరాజ్‌లపై రాజకీయ

# కక్ష తగదు..

- రాజకీయ అవకాశం ఇచ్చిన పార్టీలకే మా ప్రాధాన్యత
- విలేకరుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు




ఖమ్మం, ఆగస్టు 22, కెరటం న్యూస్

పోరాడి సాధించుకున్న తెలంగాణలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ లపై రాజకీయ కక్ష తగదని, ఏ రాజకీయ పార్టీ అయితే ముదిరాజ్ లకు రాజకీయ అవకాశాలు ఇస్తుందో ఆ పార్టీకి ప్రాధాన్యత కల్పించి గెలిపిం చుకుంటామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముది రాజ్ అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంత రావు ముదిరాజ్ మాట్లాడుతూ... పోరాడి సా ధించుకున్న తెలంగాణలో బీసీలకు తీవ్ర అన్యా యం జరుగుతుందని, అగ్రకులాల వారికి 50% కంటే ఎక్కువ సీట్లు కేటాయించి, 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను తక్కువ సీట్లు కేటా యించడం ఎంతవరకు సమంజసమన్నా రు. ఓట్లు వేయడానికి కానీ సీట్లు ఇవ్వడానికి పనిక ిరామా అని విమర్శించారు. అడుక్కునే స్థాయిలో ఉన్నంతకాలం అట్టడుగు స్థాయిలోనే ఉంచుతా రన్నారు. తెలంగాణ సాధనలో 13 మంది ముదిరాజు బిడ్డలు అమరులయ్యారని, పోలీస్ కృష్ణ అన్నను ఏమాత్రం గుర్తించడం లేదన్నారు. కెసిఆర్ ప్రకటనలో ఒక్క ముదిరాజ్ కూడా లేకపోవడం దారుణమన్నారు. బీసీలలో అత్యధి క జనాభా కలిగిన ముదిరాజ్ లను విస్మరిస్తే తగిన గుణపాఠం తప్పదు అన్నారు. ఏ రాజకీ య పార్టీ అయితే ముదిరాజ్ లకు సీట్లు కేటా యిస్తుందో ఆ పార్టీలను ఆదరించి గెలిపించు కుంటామని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి సమ స్యల సాధనకు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకు లు కొప్పెర జానకిరాములు, పగడాల అనంత రాములు, బొమ్మకంటి సైదులు, దంతాల కేశవరావు, పడిశనబోయిన రమేష్, చింతల వెంకన్న, వెంగంపల్లి సురేష్, పొన్నెబోయిన సాయి, కుడితి సురేష్, దంతాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మధిర బీఆర్ఎస్‌లో

# అసమ్మతి సెగ

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ తరఫున మధిర ఎమ్మెల్యే అభ్యర్థిగా లింగాల కమల్ రాజును ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ లింగాల కమల్ రాజు వర్గీయులు ఆనందోత్సవాలతో ఉన్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగ బయటకు వచ్చింది. మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొమ్మెర రామ్మూర్తి నిరసన దీక్ష చేపట్టారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పనిచేసిన ఉద్యమకారులకు న్యాయం జరుగ లేదంటూ, ప్రతి ఎన్నికల సమయంలో హామీలు ఇస్తూ కాలం వెళ్ళ దిస్తూ ఉద్యమకారులకు మొండిచేయి చూపిస్తున్నారని నిరాశతో చేసేది ఏమీ లేక ఏళ్ల తరబడి పార్టీ అభివృద్ధికి పాటుపడటమే తప్ప ప్రతిఫలం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమంలో పాల్గొని తెలంగాణ విముక్తి కోసం పోరాడి, పార్టీ అభివృద్ధికి శ్రమించి ఒక సైనికులా పనిచేసిన వ్యక్తిని, ఉద్యమ కారుని ప్రతిసారి ఆశ చూపి, తీరా సమయం వచ్చేసరికి మాట దాటేస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుడు బొమ్మెర రామ్మూర్తి కన్నీరు పెట్టుకున్నారు. దీంతో మధిర బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగ బయటపడింది.

మధిర అసెంబ్లీ స్థానాన్ని ఎస్సీ మాదిగ కులానికి చెందిన అభ్యర్థికి కేటాయించాలని పలుమార్లు విన్నవించుకున్న ఇస్తామని చెప్పి, ఆశ చూపి నిరాశ పరుస్తున్నారు. మధిర నియోజకవర్గంలో ఎస్సీలో మాదిగ కులానికి చెందినా ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, మాదిగ కులానికి చెందిన వారికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందన్నారు. మధిర నియోజకవర్గం లో మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ గెలవటానికి కారణం, బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి ఒకపక్క మాదిగ కులానికి చెందిన వారికి టికెట్ ఇవ్వకపోవడం ఒక కారణం అన్నారు. మరిక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున మాదిగ కులానికి చెందిన వారికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అటు ఉద్యమ కాలంలో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, బొమ్మెర రామ్మూర్తి అన్నారు.

# కొణిజర్లలో పొంగులేటి పర్యటన







**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండలంలోని సిద్దిక్ నగర్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం పర్యటించారు. శీనన్నకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున మోటర్ సైకిల్ ర్యాలీతో, డప్పు వాయిద్యాలు, కోలాట బృందంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, మాజీ సర్పంచ్ భాగం రఘునాధరావు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అలాగే వృద్ధులకు 4వేల రూపాయల ఫించన్, నిరుద్యోగ యువకులకు 2 లక్షల ఉద్యోగాలను మొదటి సంవత్సరంలోనే భర్తీ చేస్తామని, గ్యాస్ సిలిండర్‌ను 500రూపాయలకే అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయబాయి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఎల్.ఎం.డీ కన్వీనర్ సూరంపల్లి రామారావు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎంపీపీ గోసు మధు, గ్రామ సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ పాపగంటి సువార్త, మాజీ ఎంపీటీసీ ఎదునూరి శ్రీను, నాయకుడు కృష్ణారావు, రాయల పుల్లయ్య, ఎంపీటీసీ గుండ్ల కోటి, మదన్ , చల్లగొండ్ల సురేష్, రాంపూడి రోషయ్య, కొనకంచి మోషే, సురభి వెంకటప్పయ్య, తుళ్లూరి నవీన్, కావూరి శ్రీను, గడల నరేందర్ నాయుడు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కటుకూరి నర్సింహారావు, ఊటుకూరి రంజిత్, పూనాటి బాబు, దొడ్డా బాబు, పాపకంటి చిన్నబాబు, కన్నెగంటి రావు, బండారు శ్రీను, షేక్ జాన్ పాషా (గన్ను), మురళి, మచ్చా రామారావు, షేక్ రహీం, కొల్లి రమేష్, గొల్లమందన చిన్న వెంకటేశ్వర్లు, నగేష్, భాగం కిరణ్, నాగిరెడ్డి, ప్రేమ్ చంద్, శ్రీను, బండి వెంకటరమణ, జీవన్, అన్సర్, కన్నెగంటి హుస్సేన్, షేక్ బుడాన్ సాహెబ్, జాలాది భద్రయ్య తదితరులున్నారు.

**పలువురికి పరామర్శ..:** అనంతరం పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను తల్లి ఇటీవల మరణించినందున వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా పల్లిపాడు లో ఇటీవల మరణించిన మాచర్ల మల్లికార్జున్ కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇమ్మడి హరీష్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.




## స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**ఖమ్మం, ఆగస్టు 22, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10సంవత్సరాల కాలంలో మొట్ట మొదటిసారిగా ఎక్కువ మొత్తంలో 5204 స్టాఫ్ నర్స్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఆగస్టు 2న పరీక్ష నిర్వహించారని, ఆ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్టాఫ్ నర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మురళి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం స్టాఫ్ నర్స్ ల నియామకం కొరకు నిర్వహించిన పరీక్షా ఫలితాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1827 స్టాఫ్ నర్సుల నియామకం కొరకు మరొక నోటిఫికేషన్ ఇచ్చారని దానికి మరో పరీక్ష నిర్వహించకుండా ఆగస్టు 2న పరీక్ష రాసిన వారిలోనే ఈ పోస్టులను కూడా కలపాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ స్టాఫ్ నర్స్ లకు 20 మార్కులు కలపటం సమంజసం కాదని, సీనియారిటీ, వ్రాత పరీక్షలో మార్కుల ఆధారంగానే పోస్టులను నింపాలని డిమాండ్ చేశారు. కరోనా టైంలో ప్రభుత్వం అవకాశం కోసం స్టాఫ్ నర్స్ లను నియమించుకొని తర్వాత తొలగించటం దుర్మార్గమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనానికే పనిచేస్తున్నామని, తమకు కుటుంబం, పిల్లలు ఉన్నారని ప్రభుత్వం మా సమస్యను అర్థం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బి. కళ్యాణి, జి. వీరకుమారి, బి. మణి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా అవుట్ సోర్సింగ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ

**షేక్ ఖలీల్ పాషా, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ఔట్సోర్సింగ్ నూతన కార్యవర్గానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వద్దకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్ గారు తీసుకొని వెళ్లి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బాధలను వారి వేతనాల గురించి మరియు వాళ్ల రెగ్యులైజేషన్ గురించి సుమారు అర్ధ గంట సేపు చర్చించారు. రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి దృష్టికి తీసుకొని వెళ్తానని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు.



నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా అవుట్సోర్సింగ్ ఉద్యోగుల కార్యవర్గానికి అధ్యక్షులు బుర్రి వినోద్ కుమార్, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి ఎం డి. మహమ్మద్ అలీ , ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ బిందు ప్రసాద్ ఉపాధ్యక్షులు యాకూబ్ పాషా, శేషు కార్యవర్గ సభ్యులు తౌఫిక్, రాము, శేఖర్, మక్సుద్ తదితరులకు శుభాకాంక్షలు తెలియపరిచారు.

## బీఆరెస్ నుంచి కాంగ్రెస్‌లోకి పలువురి చేరిక

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

48వ డివిజన్ ఇంచార్జీ తవిడబోయిన రవీంద్ర డివిజన్ అద్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ కమిటీ తరుపున చేరిన పలువురు పార్టి నాయకులు మేచిని రామకృష్ణ, షేక్ జాహిర్, షేక్, నావిద్ షేక్ శంశుద్దిన్, ప్రతపనీ సాయి ప్రసాద్, వార శివ, తదితరులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిట్టల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కమల్ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన చింతనిప్పు కృష్ణచైతన్య

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ని పార్టీ అధినేత,సీఎం కేసీఆర్ గారు సోమవారం ప్రకటించిన సందర్భంగా వారికి పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమల్ రాజు గారిని ఖమ్మం క్వార్టర్స్ నందు కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటున్న కమల్ రాజు గారు మధిర లో గెలవడం ఖాయం అని,విజయానికి తామంతా కృషి చేస్తాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడకు అభినందనలు

- మంత్రికి అభినందనలు తెలిపిన జిల్లా టీఎన్జీవో
- మంత్రి పువ్వాడను కలిసిన వైరా, కొనిజర్ల మండల నాయకులు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అప్జల్ హసన్, కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్‌ల అధ్యక్షతన విడిఓఎస్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లా మంత్రివర్యులు, అభివృద్ధి ప్రదాత పువ్వాడ అజయ్ కుమార్ కు బిఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ గారు మూడవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ టిక్కెట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందజేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంతో ఉద్యోగులది పేగుబంధం అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తుందని .త్వరలోనే ఉద్యోగులకు గౌరవ ముఖ్యమంత్రి గారు పీ ఆర్ సి డి ఏ ల ఈ హెచ్ ఎస్ తోపాటు వరాల జల్లు కురిపిస్తారని ,ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర మరువ లేనిదని మరోసారి ఉద్యోగుల తనకు సహకరించాలని ,అలాగే జిల్లా నుంచి పోటీ చేస్తున్న బీ ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని, అంగన్‌వాడి హెల్పర్మరియులు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ లో భాగస్వామ్యులు చేయటానికి కృషి చేస్తానని జిల్లాలో టీ ఎన్ జీ ఓ సంఘం పనితీరు బావుందని ప్రతి చిన్న కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనటం మంచి పరిణామం అని వారికీ తన పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా అప్జల్ హసన్ మాట్లాడుతూ జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభివృద్ధి పథంలో జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడమే కాకుండా,నిత్యం ఉద్యోగుల సమస్యలతో పాటు ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ ప్రజాసేవకుడిగా మరోసారి టిక్కెట్ దక్కించుకోవడం సంతోషాదాయకం అన్నారు. మరో సారి వారిని వారితో పాటు జిల్లా నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత ప్రతిఒక్క ప్రభుత్వ ఉద్యోగి తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హకీమ్ ,నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్కు ,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, కట్టా నవీన్, వైస్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాసరావు,ట్రెజరర్ భాగం పవన్,మెడికల్ ఫోరం అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శాబాసు జ్యోతి,కార్యదర్శి స్వప్న ,వైరా యూనిట్ ప్రెసిడెంట్ స్వప్న, జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ .జ్యోతి ,హౌస్ బిల్డింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరుకొండ చంద్రశేఖర్,రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి ,నేలకొండపల్లి అధ్యక్షులు లవణ్ ,రఘునాథపాలెం అధ్యక్షురాలు సాయి శిరిణ్మయి ,సవర్జన్ పాల్ ,శ్యామ్ ,వివిధ ఫోరమ్ ల బాధ్యులు యూసఫ్ అహ్మద్ ,కత్తుల రవి ,ఫిరంగి శ్రీను ,గులాం ఆఫ్జల్ ,రాజు ,హబీబ్ నరేష్ ,రమణారెడ్డి అంగన్ వాడి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ,అవుట్ సొర్చింగ్ అధ్యక్ష కార్యదర్శులు వినోద్ ,ప్రవీణ్ ,మొహమ్మదాలీ అఖిలా బేగం ,రాజ్యలక్ష్మి ,నాగమణి ,దుర్గ ,తదితరులు పాల్గొన్నారు.





**పువ్వాడను కలిసిన వైరా, కొనిజర్ల మండల నాయకులు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఖమ్మంలో మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయం నందు వైరా మున్సిపల్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణర్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, పోట్ల శ్రీనివాసరావు, చెరుకుమల రవి, డేరంగుల బ్రహ్మం తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మంత్రి అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి తెలిపారు.

---

## మా సమస్యల పరిష్కారానికి
# తక్షణమే కృషి చేయండి

### జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు మధిర జర్నలిస్టుల వినతి



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సుదీర్ఘకాలంగా అమలు గాని హామీలుగా నియోజకవర్గంలో మిగిలిపోయిన జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మధిర టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజుకు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామోజు యోగేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. మధిరలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం అనంతరం ఆయనను రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల తొలుత అభినందనలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందజేయడం జరిగిందని అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన దళిత బంధు బీసీబంధు మైనార్టీ బంధు లతో పాటు గృహలక్ష్మి పథకంలో అర్హులైన జర్నలిస్టులందరికి ప్రాధాన్యతను కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ను పంపిణీ చేసేందుకు సీఎం కేసీఆర్ గతంలో, సోమవారం మౌఖికంగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఇళ్ల స్థలాల పంపిణీకి కార్యచరణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే మధిర నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులు అందరికీ న్యాయం చేసేలా తన వంతు బాధ్యతగా కృషి జరుగుతుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పాగి బాలస్వామి, తమ్మారపు బ్రహ్మం, ఏబీఎన్ లక్ష్మణ్ కిషోర్ రామ్ గంగాధర్, మువ్వా రామకృష్ణ, సూర్య సీతారాములు,పసుపులేటి శీను,మనం అరుణ్ శ్రీధర్, మధుబాబు, దుబాసి రాజేష్,గణేష్, పల్లపోతు ప్రసాద్, శ్యాం బాబు లతోపాటు పలువురు ఉన్నారు.



# జడ్పీ చైర్మన్ కమలన్నకు ఓట్లేసి రుణం తీర్చుకుంటాం..

**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

వనం వారి కిష్టాపురం గ్రామానికి చెందిన పణితి పుల్లయ్య కుమార్తె పణితీ అఖిల అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక, పేదరికంతో ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలిచి సమస్యను జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దృష్టికి తీసుకువెళ్లి కమల్ రాజు సిఫారస్ మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ సహాయ నిధి నుండి 2,50,000 ( రెండు లక్షల యాభై వేల ) రూపాయలు చెక్కును మంజూరు చేపించి మంగళవారం ఇవ్వటం జరిగింది. లింగాల కమల్ రాజ్ ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియచేయటం జరిగింది. తమ కుటుంబానికి అండగా నిలిచిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుకు వచ్చే ఎన్నికలలో ఓట్లేసి రుణం తీర్చు కుంటామని అ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్ , ముదిగొండ పీఏసీఎస్ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు నీరుకొండ సతీష్, యాకూబ్, గుంజులూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఎల్వోసీ చెక్కు అందజేత

- అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం
- రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు అండగా ఉండాలి
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, ఆగస్ట్ 22:** సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలు ఆపదలో లబ్ది పొందుతున్నాయని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన కె. ఆనందం అనే వ్యక్తి అనారోగ్యంతో అవస్థపడుతున్నారు. మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎంపీ నామ ను ఆశ్రయించగా నామ వెంటనే స్పందించి, రూ.2.50 లక్షల విలువైన ఎల్ ఓసీ చెక్కును మంజూరు చేయించారు. మంగళవారం హైదరాబాద్ లోని స్వగృహంలో ఎంపీ నామ ఎల్వోసీ చెక్కును బాధితునికి అందజేసి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ గతానికి భిన్నంగా నేడు సీఎం కేసీఆర్ అడిగిన వారందరికీ సీఎంఆర్ ఎఫ్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తూ, పార్టీలకతీతంగా ఆదుకుంటున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదని అన్నారు. గతంలో చెప్పులు తిరిగేలా తిప్పించుకుని, ఒకరిద్దరికీ అదీ రికమండేషన్ ఉన్న వారికి మంజూరు చేసేవారని చెప్పారు. కానీ నేడు సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రతి ఒక్కరికి సాయం అందుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు మరింత అండగా ఉండి మూడోసారి సీఎం గా గెలిపించుకోవాలని నామ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాలు వెంకటేశ్వరరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, జెట్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్, , మచ్చా వెంకటేశ్వరరావు



తదితరులు ఉన్నారు.

# వరంగల్‌లో ధర్నాను జయప్రదం చేయండి

- కార్యదర్శి ఎం.ప్రసాద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

టీఎస్‌యుఇఈయు, సిఐటియు అనుబంధం తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ కంపెనీ కమిటీ ఆధ్వర్యంలో 24న ఎన్పీడీసీఎల్ ఆఫీస్ ముందు ధర్నా ను నిర్వహించనున్నట్లు అధ్యక్షులు జి.ఆంజనేయులు, కార్యదర్శి ఎం.ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్, వెంకటరాజు ఎ.న్ స్వామి, కే.రమేష్. గౌరవ అధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి లు ఒక ప్రకటనలో తెలియజేశారు . శాఖలో అన్ మేన్ కార్మికులు డిపార్ట్మెంట్లో ఇతర కార్మికులు చేసే అన్ని రకాల పనులు చేస్తున్నారని వీరికి హాయ్ స్కిల్ వేతనం ఇవ్వాలని వీరిని ఆర్టిజన్లుగా గుర్తించాలని . సమాన పనికి సమాన వేతనం అందజేయాలని కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది . వీటితోపాటు ఎన్పీడీసీఎల్ లో పనిచేయుచున్న పిసీ రేట్ కార్మికులకు కనీస వేతనాలు జీవో నెంబర్ 11 ప్రకారము ఇవ్వాలని , 2011 జేఎల్ఎం బ్యాచ్ వారికి ఏరియర్ లు రావాల్సి ఉందని , 2019 జేఎల్ఎం వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని కమిటీ కోరింది .



# పత్రికా విలేకరులకు కేసీఆర్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



కుల పత్రికలలో, వార్తలను రాసే, పనిచేసే విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వనని కెసిఆర్ తీవ్రంగా విమర్శలు చేయడాన్ని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని కార్యదర్శి సివై పుల్లయ్య ఒక పత్రిక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. కెసిఆర్ వ్యాఖ్యలను, అహంకార పూరితమైన మాటలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా నిరశించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను గుర్తు చేస్తూ, ప్రజలను చైతన్యం చేస్తు పత్రికలు మన విధులను రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం నిర్వహిస్తుంటే, కెసిఆర్ తన అతి నిరంకుశంగా పత్రికల పట్ల వ్యవహరించుట ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదని ఆయన విమర్శించారు. మన ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను విశ్లేషిస్తూ వార్తలు రాస్తే సహించలేని స్థితిలో కేసీఆర్ ప్రభుత్వం భ్ర మలలో జీవిస్తున్నదని,తన తప్పులను గుర్తించి సరి చేసుకోకుండా, పత్రికల మీద తేలికగా విరుచుకు పడటం, అక్కస్సును వెళ్లగక్కడం సరైనది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పత్రికల ఎడల మాట్లాడుతున్న భాషనుమార్చుకోవాలని, విలేకరులను తేలికగా లెక్కేసి మనస్థాపన కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయటం సరైనది కాదన్నారు.

# నాయకన్‌గూడెం నుంచి ఎర్రవరానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుమేష్ యాదవ్, నరేష్ యాదవ్ డిమాండ్
- కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్‌కి వినతిపత్రం అందజేత

**కోదాడ, ఆగస్ట్ 22:**

ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల పరిధిలోని నాయకన్‌గూడెం గ్రామం నుంచి కోదాడ సమీపంలోని ఎర్రవరం బాల ఉగ్ర నరసింహస్వామి ఆలయానికి టీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి యల్లావుల సుమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నరేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈ మేరకు కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎర్రవరం ఆలయం అత్యంత ప్రాచుర్యం పొందిందని, భక్తులు పరిసర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించారు.



# ఖమ్మంలో ఘోర రోడ్డు ప్రమాదం

**కర్నాటి భాస్కర్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం శ్రీ శ్రీ శ్రీ హెూటల్ సిగ్నల్ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఇల్లందు గాంధీనగర్ కు చెందిన ఎచ్చు రవిబాబు, సునీత ఖమ్మంలో ఒక ఫంక్షన్కు పోయి తిరిగి ఇంటికి వెళుతుండగా శ్రీ శ్రీ శ్రీ హెూటల్ దగ్గర గ్రీన్ సిగ్నల్ పడింది. వెంటనే వాహనాలు బయల్దేరాయి.ఈక్రమంలో పక్కన ఉన్న టిప్పర్ నంబర్ ఏపీ 39 యూ ఈ 8473 టిప్పర్ ఒక్కసారిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా రాంబాబు సునీత ఇద్దరు టైరు కింద పడ్డారు.ఈక్రమంలో సునీత రెండు కాళ్ళ మీద చర్మం విడిపోయింది.ఒక కాలు విరిగిపోయింది. వారిని ఆసుపత్రికి తరలించారు.

